పత్రికాప్రకటన కాకినాడ, సెప్టెంబరు 21, 2020.

జిల్లాలో వివిధ సంక్షేమ పథకాలు సంబంధించి బ్యాంక్ లింకేజ్ లక్ష్యాలు నిర్ధేశించిన గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి బ్యాంకు అధికారులకు సూచించారు.

సోమవారం జిల్లాలో అమలవున్న వివిధ సంక్షేమ పథకాల, బ్యాంక్ లింకేజ్ గ్రౌండింగ్ వివరాలు సంబంధించి డిఆర్‌డిఏ, మెప్మా, పరిశ్రమలు మరియు ఎస్.సి, బిసి కార్పోరేషన్ల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లతో జూమ్ యాఫ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజ్ సంబంధించి గ్రౌండింగ్ ప్రక్రియలో నిర్ధేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. రూణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఆలసత్వం చేయకుండా నిర్ధేశించిన గడువు లోపు లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఏప్రిల్ 2020 నుండి ఆగష్టు నెల వరకు 15వేల 992 సంఘాలకు గాను రూ.536.53 కోట్లు లక్ష్యం నిర్ధేశించగా ఆగష్టు నెల వరకు 39వేల 285 సంఘాలకు రూ.752.82 కోట్లతో ప్రగతి సాధించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డిఆర్ డిఏ ద్వారా వైఎస్ఆర్ చేయూత, ఆసరా, వైఎస్ఆర్ బీమా, జగన్నతోడు వంటి పథకాల ద్వారా వ్యాపారాలు చేసే వారి వివరాలు గ్రౌండింగ్‌ను పూర్తి చేయాలన్నారు. వైఎస్ఆర్ చేయూత పథకం సంబంధించి 21లక్షల 92వేల 8 లబ్ధిదారులకు గాను 20లక్షల 84వేల 43 మంది లబ్ధిదారులు వివిధ వ్యాపారాలు చేయుటకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదే విధంగా జగన్న తోడు పథకం సంబంధించి ఇప్పటి వరకు 6లక్షల 77వేల 4 మంది లబ్ధిదారులు నమోదు కాబడినారన్నారు. వైఎస్ఆర్ బీమా సంబంధించి 15లక్షల 76వేల 964 రైస్ కార్డుల సంఖ్య గాను 12లక్షల 43వేల 28 రైస్ కార్డులు నమోదు చేయడం జరిగిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో పియం స్వానిధి పథకం కింద 8వేల 44 మంది వీధి వ్యాపారస్తులు రిజిష్టరేషన్ పూర్తి చేయగా 3వేల 517మందికి లోను మంజూరు చేయడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ చేయూత పథకం సంబంధించి 3లక్షల 75వేల 55 మంది లబ్ధిదారులకు గాను 28వేల 721మంది వివిధ యాక్టవిటీలకు ఆప్షన్ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. బ్యాంక్ లింకేజ్ లో భాగంగా స్వయం సహాయక సంఘాలను కరోనా సమయంలో ఆదుకొనేందుకు కోవిడ్ రుణం కింద 1,894 స్వయం సంఘాలకు రూ. 9.94కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కాకినాడ నగరపాలకు సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పూండ్కర్, జేసి (డబ్ల్యూ) జి.రాజకుమారి, డిఆర్‌డిఏ పిడి వై.హరిహరనాధ్, మెప్మా పిడి కె.శ్రీరమణి, జిఎమ్ డిఐపిసి బి.శ్రీనివాస్, ఎల్‌డిఎమ్ షణ్ముఖరావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)